దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
గురువారం | 14 | మే | 2026

# భజన కార్యక్రమం కోసం మౌత్ పీసులు అందజేసిన మేకల నాగరాజు గురుస్వామి



తొలి సమయం పెబ్బేరు మే 13

ఇంటింటా భజన  మన ఇంట్లో భజన కార్యక్రమం భక్తి, సంస్కృతి, సనాతన సంప్రదాయాలను ప్రతి ఇంటికి చేరవేసే పవిత్ర యజ్ఞమని పెబ్బేరు గురుస్వాములు అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆధ్యాత్మిక చైతన్యం పెరుగుతుందని, కుటుంబాల్లో శాంతి, ఐక్యత, భక్తి భావాలు మరింత బలపడతాయని పేర్కొన్నారు.భజన కార్యక్రమాలు మరింత ఘనంగా నిర్వహించేందుకు భజన బృందానికి అవసరమైన మౌత్ పీసులను అందజేయడం ఆనందంగా ఉందన్ని గురుస్వాములు తెలియజేశారు. భక్తి మార్గంలో సేవ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని మేకల.నాగరాజు తెలిపారు.ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సహకరించి, భజన సంప్రదాయాన్ని గ్రామ గ్రామాన విస్తరింపజేయాలని పెబ్బేరు అయ్యప్ప స్వామి భజన బృందం పిలుపునిచ్చారు.ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప.

# పెబ్బేరు మినీ స్టేడియంలో క్రికెట్ శిక్షణ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్

### యువ క్రికెటర్లకు రూ.10 వేల చేయూత




తొలి సమయం పెబ్బేరు మే 13

పెబ్బేరు పట్టణంలోని మినీ స్టేడియంలో మహబూబ్‌నగర్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ శిక్షణ శిబిరం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ శిబిరాన్ని ప్రారంభించి యువ క్రీడాకారులను ఉత్సాహపరిచారు. గ్రామీణ ప్రాంతాల యువత క్రీడల్లో ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, పట్టుదలతో శిక్షణ తీసుకుంటే మంచి అవకాశాలు సాధించవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా పేద కుటుంబాలకు చెందిన యువ క్రికెటర్ల కోసం క్రికెట్ సామగ్రి కొనుగోలుకు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. ఆయన సహాయంపై క్రీడాకారులు, అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.మహబూబ్‌నగర్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ మే నెల నుంచి జూన్ వరకు నెల రోజులపాటు శిక్షణ శిబిరం కొనసాగుతుందని తెలిపారు. అనుభవజ్ఞులైన కోచ్‌ల ఆధ్వర్యంలో బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌తో పాటు ఫిట్‌నెస్‌పై ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక క్రీడాకారులు, యువత, క్రికెట్ అభిమానులు, అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా యువ ఆటగాళ్లు ఉత్సాహంగా ప్రాక్టీస్ నిర్వహించారు.

# గ్రామపంచాయతీల వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి

**- నిధులు మంజూరు చేస్తూ నిరంతరం అభివృద్ధి దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం**

**అధికారులు గ్రామాల్లో త్రాగునీరు సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి అని ఆదేశాలు ఇచ్చిన మంత్రి సీతక్క..**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)మక్కలు, దాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలి.**

**కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో, పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి,**

**ముఖ్యమంత్రి సలహాదారు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి**





తొలి సమయం మహబూబాబాద్ మే 13:

బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, అధ్యక్షతన జిల్లా స్థాయి అభివృద్ధి పనుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ధనసరి అనసూయ సీతక్క, ముఖ్యమంత్రి సలహాదారు రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు, మహబూబాబాద్ ఎం.పి పోరిక బలరాం నాయక్, డాక్టర్ భూక్య మురళి నాయక్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వేసవి తీవ్రత నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో అత్యంత అధిక ప్రాధాన్యతగా  త్రాగునీటి సమస్య రాకుండా క్షేత్రస్థాయిలో పంచాయతీరాజ్ గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ జిల్లా యంత్రాంగం పకడ్బందీ ప్రణాళికలతో ముందుకు సాగాలని గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించినందున పద్దుల వారీగా ఖర్చులు చేసి అభివృద్ధికి కృషి చేయాలని, ప్రస్తుతం ధాన్యం మొక్కజొన్న ల కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి వచ్చిన లక్ష్యాన్ని చేరుకోవాలని, ఐకెపి ఆధ్వర్యంలో కొనసాగుతున్న దాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీల వ్యవస్థలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం అధిక నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధి దిశగా పయనిస్తుందని నిత్యం గ్రామాలు పట్టణాల పేద ప్రజల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, దేశంలో ఎక్కడా లేని విధంగా వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామన్నారు,కొంతమంది అభివృద్ధి పనులపై దుష్ప్రచారం చేస్తున్నారని అట్టివారిని సహించేది లేదన్నారు, రానున్న వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని నూతన లైన్లు ఇతర సమస్యలు వెంటనే పరిష్కరించుకోవాలని అన్నారు,ముఖ్యమంత్రి సలహాదారు రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే జూన్ మాసంలో జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లాలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజ్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయం, ఉద్యానవన శాఖ యూనివర్సిటీ, జెఎన్టీయు, ఇంటిగ్రేటెడ్ పాఠశాలల భవన నిర్మాణాలు, ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి, మున్సిపల్ తదితర శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వేగం పెంచి ప్రారంభోత్సవం శంకుస్థాపనలకు సిద్ధంగా ఉండాలని సంబంధిత అధికారులకు సూచించారు,గత సీజన్ తో పోల్చుకుంటే ఈ సీజన్లో మరి ధాన్యం, మొక్కజొన్నల దిగుబడి అధికంగా ఉన్నందున అందుకు తగిన విధంగా క్షేత్రస్థాయిలో సిబ్బందిని హమాలీలను లారీలను, ట్రాక్టర్స్, డీసీఎం, తదితర సదుపాయాల ద్వారా ధాన్యాన్ని, మొక్కజొన్నలను కొనుగోలు చేసి వెంట వెంటనే తరలించాలని సూచించారు.పంట మార్పిడి విధానం పై రైతులకు అవగాహన కల్పించాలని ధాన్యంతో పాటు ఇతర వాణిజ్య పంటలను సాగు చేసేందుకు ప్రోత్సహించాలని తద్వారా రైతులకు అధిక లాభాలు వస్తాయని కోతుల బెడద కూడా లేకుండా ఉంటుందని సూచించారు. జిల్లాలోని ఐదు మున్సిపల్ ప్రాంతాల అభివృద్ధి కోసం సుమారు 150 నుండి 200 కోట్ల నిధులతో పనులు జరుగుతున్నాయని, అధికారులు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలిస్తూ ఉంటూ ఉండాలని సూచించారు, జిల్లాలో కొంతమంది నిరుపేదలు అటవీ భూములు, పోడు భూముల సమస్యలు ఉన్నందున అర్హులైన నిరుపేదలు అట్టి భూములలో నివాస స్థలాలు ఏర్పరచుకొని ఉన్నారని వారిని అటవీశాఖ అధికారులు కొంత ఇబ్బందులకు గురిచేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని, పేద ప్రజల ను ఇబ్బందులకు గురి చేయవద్దని ప్రభుత్వ అధికారులు సహకరించాలని కోరారు,మక్కలు,ధాన్యం కొనుగోళ్లలో కొంతమంది కావాలని అసత్య ప్రచారాలు చేస్తున్నారని అందుకు అధికారులు వారు చేస్తున్న పనుల వివరాలను వెంటవెంటనే తెలియపరచాలని సూచించారు,జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఎవరైనా కబ్జాలకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు సూచించారు,ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ మాట్లాడుతూ జిల్లాలో మొక్కజొన్న,ధాన్యం కొనుగోళ్లలో అధికారులు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని ఇప్పటికే కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించడం కోసం ముందస్తు చర్యలు తీసుకొని సాగాలన్నారు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోల పనితీరులలో పారదర్శకంగా వ్యవహరించి నిధులను సక్రమంగా వినియోగించే విధంగా పంచాయతీరాజ్ డిపిఓ చర్యలు తీసుకోవాలని సూచించారు. మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కలిసి పనిచేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే నిధుల ద్వారా అభివృద్ధి సాధించుకోవాలని తెలిపారు.మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ జిల్లాలో మక్కలు, ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఇప్పటికే జిల్లాలో తక్కువ శాతం కొనుగోలు అయిందని తెలిపారు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ధాన్యం నిల్వల కోసం గోదాములను పరిశీలించాలని, ధాన్యాన్ని తరలించడం కోసం వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని, హమాలీలను అధికంగా నియమించుకోవాలని సూచించారు.సమావేశానికి హాజరైన మంత్రి, రాజ్యసభ సభ్యులు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులకు  మక్కలు, దాన్యం కొనుగోళ్ల, అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు నిర్వహణ తీసుకుంటున్న చర్యలపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ కార్యాలయ) నిర్మాణం వివరాలను కోరగా ఎస్పీ డాక్టర్ శబరిష్ మాట్లాడుతూ ఇప్పటికే దాదాపుగా పూర్తయిన కార్యాలయ పనులలో పెండింగ్ ఉన్న వాటిని వెంటనే పూర్తి చేయుటకు చర్యలు తీసుకొని సంబంధిత అధికారులను ఆదేశాలు జారీ చేస్తామని చెప్పారు.అనంతరం వారు చెప్పిన సూచనలు సలహాలు స్వీకరించుకుని సంబంధిత అధికారులకు జారీ చేసి ప్రత్యక్షంగా స్వయంగా పనులు సమస్యల పరిష్కారం నిమిత్తం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్, జిల్లా ఫారెస్ట్ అధికారి విశాల్ బత్తుల, అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి, మహబూబాబాద్ పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ గుగులోతు జ్యోతి, కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవ రెడ్డి, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జడ్పీ సీఈవో పురుషోత్తం, అన్ని విభాగాల జిల్లా అధికారులు, డోర్నకల్, మరిపెడ తొర్రూరు, కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్లు , వైస్ చైర్మన్లు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.